### ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో

## అగ్ని వీర్ జవాన్లకు సన్మానం




బిచ్కుంద,బతుకమ్మ: ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్) బిచ్కుందలో నేడు కళాశాల విద్యార్థులు భారత సైన్యంలోని అగ్ని వీర్ కు ఎంపికైన కళాశాల విద్యార్థులు శిక్షణ పూర్తి చేసుకున్న బి.ఎ విద్యార్థి పాంచాల్ హనుమంత్ ఒడిశాలోని ఏ ఏ డి సెంటర్లో ఆరు నెలల శిక్షణ పూర్తిచేసి రాజస్థాన్లోని సూరత్ ఘడ్ లో పోస్టింగ్,బి.జడ్.సి విద్యార్థి కే. బాలాజీ భోపాల్ 3%జువీజు% సెంటర్లో ఆరునెల శిక్షణ పూర్తి చేసుకొని గుజరాత్ లో పోస్టింగ్ పొందిన విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపాల్ కె.అశోక్ మరియు అధ్యాపక బృందం సన్మానించారు. ప్రిన్సిపల్ మాట్లాడుతూ కళాశాల విద్యార్థులు దేశ సేవలో భాగం కావడం సంతోషకరమని,వారి క్రమశిక్షణ,పట్టుదల ను కొనియాడారు . వారిని సూర్తీగా తీసుకొని దేశ సేవలో భాగం కావాలని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజలు మీపై ఉంచిన విశ్వాసాన్ని వమ్ము చేయవద్దు

### సహాయ వాలంటీర్ ఆర్గనైజేషన్ కార్యదర్శి వి.ఎం.శివకుమార్



రుద్రూర్, డిసెంబర్ 29 (బతుకమ్మ న్యూస్) : ప్రజలు మీపై ఉంచిన విశ్వాసాన్ని వమ్ము చేయవద్దని సహాయ వాలంటీర్ ఆర్గనైజేషన్ కార్యదర్శి వి.ఎం.శివకుమార్ అన్నారు. రుద్రూర్ మండలం రాణంపల్లి గ్రామ సర్పంచ్ గా గెలుపొందిన కొండల్ వాడి శంకర్ ను సోమవారం సహాయ వాలంటీర్ ఆర్గనైజేషన్ కార్యదర్శి వి.ఎం.శివకుమార్ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందరరేగా సహాయ వాలంటీర్ ఆర్గనైజేషన్ కార్యదర్శి శివకుమార్ మాట్లాడుతూ.. గ్రామ సర్పంచ్, పాలకవర్గం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ప్రజలు మీపై ఉంచిన విశ్వాసాన్ని వమ్ము చేయకుండా ఎల్లవేళల వారి ఆకాంక్షలను నెరవేర్చాలన్నారు. గ్రామంలో పార్టీలకతీతంగా అందరిని కలుపుకొని గ్రామాభివృద్ధికి తోడ్పాటు అందించాలని ఆయన సూచించారు. రాజకీయాలు అనేవి ఎన్నికలు పూర్తయ్యే వరకు ఉండాలే తప్పా, కక్షలు పెంచుకొని పోటీ చేసిన వాళ్లను శత్రువులుగా చూడరాదన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రుద్రూర్ మండల అధ్యక్షులు తోట అరుణ్ కుమార్, పెద్దలు వెంకన్నా, తదితరులు పాల్గొన్నారు.

## నిషేధిత చైనా మాంజా విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు

### బిచ్కుంద ఎస్సై మోహన్ రెడ్డి

బిచ్కుంద, బతుకమ్మ: కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండలంలో ప్రభుత్వం నిషేధించిన చైనా మాంజాను ఎవరైనా విక్రయించినట్లయితే వారిపై కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ మోహన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. సూచించారు. చైనా మాంజ తో పతంగులు ఎగరవేస్తే వాటి వల్ల వాహనదారులకు పక్షులకు,ఎగరవేసే ప్రజలకు ప్రమాదం ఉన్నందున ప్రభుత్వం చైనా మాంజాను నిషేధించిందని పేర్కొన్నారు. చైనా మంచాను ఎవరైనా విక్రయిస్తే తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు.



# ఒకేషనల్ విద్య అనేది సెంట్రల్ గవర్నమెంట్ ఇచ్చిన వరం

### కళాశాల ప్రిన్సిపల్ సుధారాణి




నిజామాబాద్ సిటి, బతుకమ్మ : తెలంగాణ ఆదర్శ జూనియర్ కళాశాలలో సోమవారం గత దసరా సెలవులలో ఇంటెన్షిప్ ప్రోగ్రామ్ పూర్తి చేసుకున్నటువంటి ఇంటర్ రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం వారు అందించినటువంటి సర్టిఫికెట్స్ ని మండల అధికారులు , అమ్మ ఆదర్శ పాఠశాల మెంబర్స్ తో అలాగే వోకేషనల్, ప్రిన్సిపల్ చే అంద˘జేశారు. కళాశాల ప్రిన్సిపల్ సుధారాణి మాట్లాడుతూ ఒకేషనల్ విద్య అనేది సెంట్రల్ గవర్నమెంట్ ఇచ్చిన టువంటి ఒక వరమన్నారు. అద నంగా నైపుణ్యం కలిగినటువంటి కంప్యూటర్ విద్యను అలాగే అసి స్టెంట్ ఫ్యాషన్ డిజైన్ విద్యను మా కళాశాల నుండి పిల్లలకు నేర్పిస్తున్నా మన్నారు. దసరా సెలవులలో 69 మంది మన సీనియర్ ఇంటర్ విద్యా ర్థులు ఇంటర్నీటీలో పాల్గొని అక్కడ వీరికి??కళాశాలలో నేర్చుకున్న విద్యతోపాటు నేరుగా నైపుణ్యాన్ని పొందడానికి అనువైన ప్రాంతాలను ముందుగానే ఎంపిక చేసి విద్యార్థులు అక్కడికి వెళ్లి??అక్కడ జరుగుతున్నటువంటి వర్క్ చేస్తూ , వారితో పాటు పనిచేస్తూ చాలా వరకు అదుతేంగా నేర్చుకున్నారని చెప్పారు. విద్యార్థులు పది రోజుల దసరా సెలవులలో నేర్చుకున్న టువంటి వారి నైపుణ్యాలను పిపిటి ప్రజెంటేషన్ ద్వారా వారి వచ్చినటు వంటి వారి తల్లిదండ్రులకు అలాగే మొదటి సంవత్సరం చదువుతున్నటు వంటి విద్యార్థులకు అర్థమయ్యే వి ధంగా ప్రెసెంటేషన్ ఇచ్చారు.

ఒక్కొ క్క విద్యార్థి ఒక్కొక్క నైపుణ్యాన్ని వివరిస్తూ వారికి ఆ పది రోజుల్లో కలిగినటువంటి అనుభూతులను ఉపాధ్యాయులు, తల్లిదండ్రులతో షేర్ చేసుకున్నారు. అలాగే పిల్లల తల్లిదండ్రులు మాట్లాడుతూ ఈ అవకాశాన్ని కల్పించినటువంటి కళాశాల ప్రిన్సిపల్ కి వోకేషనల్ టీచర్స్ కి అలాగే ప్రభుత్వానికి ధన్య వాదాలు తెలిపారు. ఈ కార్య క్రమంలో కళాశాల ప్రిన్సిపల్ సుధా రాణి, ఉపాధ్యాయ సిబ్బంది అలాగే ఒకేషనల్ టీచర్స్ సురేష్, స్వాతి అలాగే మండల అధికారులు, అమ్మ ఆదర్శ పాఠశాల మెంబర్స్ పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# టీబి ముక్త్ భారత్ అభియాన్ శిబిరం ఏర్పాటు

రుద్రూర్, డిసెంబర్ 29 (బతుకమ్మ న్యూస్) : రుద్రూర్ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్ అయోషా సిద్దిక ఆధ్వర్యంలో సోమవారం ప్రధానమంత్రి టీబీ ముత్తుభారత్ అభియాన్ శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందరరేగా వైద్యాధికారిణి డాక్టర్ అయోషా సిద్దిఖా మాట్లాడుతూ.. ఈ శిబిరంలో క్షయ వ్యాధి అనుమానిత లక్షణాలు కలిగిన 81 మంది రోగులకు ఛాతి ఎక్రే మిషన్ ద్వారా ఎక్రేలను తీయడం జరిగింద న్నారు. క్షయ వ్యాధిపై ఎటువంటి భయాందోళన చెందవద్దని, క్షయ వ్యాధి ఆరు నెలల మందులతో పూర్తిగా నయమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఇందూరు సునీత, జిల్లా అడిషనల్ వైద్య ఆరోగ్య అధికారిణి డాక్టర్ దేవి నాగేశ్వరి, ఆరోగ్య పర్యవేక్షకులు రవి, జిల్లా టిబి కోఆర్డినేటర్ నరేష్, టీవీ సూపర్వైజర్ హర్షద్, ల్యాబ్ టెక్నీషి యన్ నిజాముద్దీన్, ఆరోగ్య కార్యకర్తలు శిరీష, గౌరీ, ప్రమీల, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ సలహాదారులు సుదర్శన్ రెడ్డిని కలిసిన టీఎన్జీవో నాయకులు



నిజామాబాద్ , బతుకమ్మ : ప్రభుత్వ ముఖ్య సలహాదారులు ప్రొద్దుటూరి సుదర్శన్ రెడ్డిని హైదరాబాద్ లోని వారి నివాసంలో టీఎన్జీవో నాయ కులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఉద్యోగుల సమస్యలపై టీఎన్జీవో అధ్యక్షులు నాశెట్టి సుమన్ ఆయనతో చర్చించగా... సానుకూలంగా స్పందించి,సమస్యలను పరిష్కరించుటకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం సుదర్శన్ రెడ్డికి టీఎన్జీవోస్ పక్షాన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నేతికుంట శేఖర్, అర్బన్ కార్యదర్శి మారుతి,జిల్లా కార్యవర్గ సభ్యులు స్వామి తదితరులు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని వ్యక్తి మృతి



నిజామాబాద్ క్రైం, బతుకమ్మ : నిజామాబాద్ నగరంలోని శివాజీ చౌక్?వద్ద ఒక గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం పడిఉందని, బ్లూకోర్టు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు 3వ టౌన్ ఎస్సై హరిబాబు తెలిపారు. మృతదేహం మగ వ్యక్తి వయస్సు సుమారు 40 నుండి 50?సంవత్సరాలు ఉండి నలుపు రంగులో ఉన్నాడని, అతని ఒంటిపైన ఆరెంజ్ టీ షర్టు, తెలుపు నలుపు రంగు లైనింగ్స్ షర్టు, ఆష్ కలర్ పాయింట్ ధరించి ఉన్నట్లు ఎస్సై తెలిపారు. పోలీసులు వ్యక్తి గురించి చుట్టుపక్కల ఆరా తీసినారు కానీ ఎలాంటి ఆధారాలు తెలియరా లేద న్నారు. గుర్తుతెలియని వ్యక్తి గురించి ఏదైనా సమాచారం ఎవరికైనా తెలిసినచో త్రీ టౌన్ ఎస్ హెచ్ నంబర్ 8712659839 సమాచారం అందించాలన్నారు.